అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 07 సెప్టెంబర్ 2023 పేజీలు : 04



# రాయదుర్గం టీడీపీ అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు

**- అధికారికంగా ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు**

**- ఎన్నికల నగార మోగించిన టిడిపి అధినేత - ఇక వైసీపీ అభ్యర్థి కాపునా.. మెట్టునా..**

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల నగార మోగించారు. వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులే టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగుతారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడం విశేషం. కాలవ శ్రీనివాసులును టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగుతారని, టిడిపి అధినేత ప్రకటించడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కాలవ శ్రీనివాసులు ఎంపిగా బరిలో దింపి, రాయదుర్గం నుంచి దీపక్‌రెడ్డి లేదా పూల నాగరాజు బరిలోకి దింపే అవకాశం ఉందని కొద్ది కాలంగా ప్రచారంలో ఉంది. అయితే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాత్రం నా విషయంలో మా బాస్ క్లారిటీతో ఉన్నారు. రాయదుర్గం నుంచి బరిలోకి దిగేది నేనే అంటూ చెబుతూ వచ్చారు. బుధవారం రాయదుర్గం పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అధికారికంగా కాలవ శ్రీనివాసులు పేరు ప్రకటించడంతో సస్పెన్స్‌కు తెరతీసినట్లైంది. ఎన్నో ఏళ్లు పాత్రికేయ వృత్తిలో కొనసాగిన కాలవ శ్రీనివాసులు 1999 లోక్ సభ ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. జిల్లా రాజకీయాల్లో ఉద్దండుడిగా గుర్తింపు ఉన్న అనంత వెంకటరామిరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా అనంతపురం లోక్ సభ ఎన్నికల్లో ఆ ఎన్నికల్లో బరిలో నిలిచారు. ఎవరూ ఊహించని విధంగా 1999 ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డిపై కాలవ శ్రీనివాసులు గెలిచి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆ తర్వాత 2004 ఎంపి ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డి చేతిలో కాలవ శ్రీనివాసులు ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి కాలవ శ్రీనివాసులు టీడీపి అభ్యర్థిగాపోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన కాపు రామచంద్రారెడ్డిని ఓడించి టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా పని చేశారు. టీడీపీలో ఒకవైపు పొలిట్‌బ్యూరో మెంబర్‌గా పని చేస్తూ, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా పని చేసి చంద్రబాబుకు దగ్గరయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం స్థానంలో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగిన కాలవ శ్రీనివాసులును వైసీపీ అభ్యర్థి కాపు రామచంద్రారెడ్డి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసీపీ హవాలో కాలవ కూడా ఓడిపోయారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాయదుర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లేదా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి బరిలో దిగే అవకాశం ఉంది. వైసీపీ తరుపున ఎవరిని బరిలో దింపుతారన్నది స్పష్టత రావాల్సి ఉంది.

## రండి కదలిరండి..

# కలసికట్టుగా కదం తొక్కుదాం..

- ❖ మన పిల్లల భవిష్యత్తుకు గ్యారెంటీని ఎన్నుకుందాం
- ❖ పసుపు దళపతి నారా చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేద్దాం
- ❖ ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ..
- ❖ రాష్ట్ర భవిష్యత్తు కోసమే పర్యటన.. టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

రండి కదలి రండి ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ ఇస్తూ రైతన్నలు యువత కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు రేపు అనగా సెప్టెంబర్ 7న గుత్తి పట్టణానికి సాయంత్రం విచ్చేయి స్తున్నారు. కావున గుంతకల్ నియోజకవర్గ ప్రజలారా రండి కలసిరండి కదలి రండి మన తెలుగు ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం పసుపు దళపతి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలుకుదాం.. రండి కదలిరండి కలిసి రండి కదం తొక్కుదాం అని గుంతకల్లు నియోజక ర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45 రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చాలా రోజులు తర్వాత మన గుంతకల్ నియోజకవర్గానికి విచ్చేయుచున్నారని అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అరాచ కాలను బడుగు బలహీన వర్గాలకి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ద్రోహాలకి ఎంతో మంది విద్యార్థులు ప్రత్యేక హోదా వస్తాదని ఆశించి ప్రత్యేక హోదా రాకపోగా ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడిన దౌర్భాగ్య పరిస్థితి అని బ్రాండ్లు లేని కల్తీ మద్యాన్ని సొంత బ్రాండ్లు స ృష్టించుకుని సీఎం జగన్‌రెడ్డి అమ్మకాలు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చి ఈ విధంగా దౌర్భాగ పరిస్థితి సృష్టించిన వాతావరణం మరి అందులో రాజధాని దిక్కూచి లేకోకుండా చేసిన దౌర్భాగ్య పరిస్థితి ఇవన్నీ చూసుకుంటే రాష్ట్ర అభివృద్ధి పురోగతికాకోకుండా ఆధోగతి పాలై పోయిందన్నారు. వీటికి అన్నిటికి కూడా మనకు ఒక భరోసా అనేటువంటి చాలా అవసరమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతలకి విద్యార్థులకి కార్మికులకి కర్షకులకి అందరికీ కూడా ధైర్యాన్ని నింపడం కోసం మా అధినాయకు డైనటు వంటి నారాచంద్రబాబు సెప్టెంబర్ 7 గుంతకల్లు నియోజకవర్గానికి విచ్చేయుచున్నారు. మరి కార్యకర్తలు అభిమానులు అందరూ ఉత్సాహంగా ఆనందంగా అభిమానంతో తరలివస్తున్న వారందరికీ అన్ని రకాల వసతులు బోజనం, నీటి, వసతి వచ్చిపోవడానికి వాహనాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎంతో విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త కూడా ఎదురు చూస్తున్నారన్నారు. బాబు పర్యటనలో 30 వేల పైచిలుకే ప్రజలు స్వచ్ఛందంగా రైతన్నలు తరలివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. వారందరికీ కూడా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు చేశామన్నారు. వాహనాలు లేని వారికి బాబు పర్యటనకు రావడానికి ఇబ్బంది పడుతున్న వారికి పిజెఆర్ ట్రస్టు సర్వీస్ నెంబర్ ఏర్పాటు చేశాం.. 9888539999ఈ నెంబర్ గత 15 సంవత్సరాల నుంచి సర్వీసు చేస్తున్న విధి విధానం నెంబర్‌కి ఎవరైనా ఇబ్బంది పడుతుంటే ఫోన్ చేసి తమకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. భోజనం వసతులు కావచ్చు, వాహన వసతులు కావచుచ, నీటి వసతులు కావచ్చు ఈ నెంబర్‌కి సంప్రదించి సంతోషంగా బాబు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. గుంతకల్లు పట్టణంలో స్పిన్నింగ్ మిల్లు చూస్తున్నాం వాటిని రాజకీయం చేయడానికి వాడుకుంటున్నారు. తప్ప ఆ స్పిన్నింగ్ మిల్లు నుంచి పదివేల మంది పైచిలుకే ఆధారపడిన కుటుంబాలు బుధవారం రోడ్డున పడిన దౌర్భాగ్య పరిస్థితి అన్నారు. మరి అటువంటి వారికి భవిష్యత్తులో తప్పకుండా మా ఆధ్వర్యంలో బాబు ఆధ్వర్యంలో తప్పకుండా స్పిన్నింగ్ మిల్ ఓపెన్ చేయించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వాటికి దిక్సూచిగా నాందిగా మొట్టమొదటిగా మెట్టుగా గజరంపల్లి గ్రామంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీ ఒకటి స్థాపించామన్నారు. ప్రత్యక్షంగా 1000 కుటుంబాలకి పరోక్షంగా 5వేల కుటుంబానికి ఫ్యాక్టరీ నుంచి జీవన వసతి ఏర్పాటు చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో తొందరలో నారా చంద్రబాబునాయుడు ప్రారంభోత్సవ కార్యక్రకమానికి విచ్చేస్తున్నారు. రేపు కూడా వ్యాలీ గ్రీన్ గార్మెంట్‌ని సందర్శించి కార్మికులతో చర్చించే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు.

# దశాబ్దాలుగా ఓటు హక్కు లేని సంచారజాతి

**- ప్రభుత్వ సంక్షేమానికి ఆమడదూరం - కలెక్టర్‌చొరవతో సమస్యకు పరిష్కారం**



కలెక్టర్ కార్యాలయం ఎదుట తాము పొందిన జనన ధృవీకరణ పత్రాలు చూపుతున్న సంచార జాతుల వారు



కొత్తచెరువు గ్రామ శివార్లలోని సంచార జాతులవారు నివాసముంటున్న గుడిసెలు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త ప్రతినిధి:

దశాబ్దాలుగా సంచార జాతి వారికి ఓటు హక్కు లేకపోవడంతో నేతల ఆదరణకు నోచుకోక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో ఉంటూ దుర్భరమైన జీవితాలతో కాలం వెల్లదీస్తూ వచ్చారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు మండలంలో దశాబ్దాలుగా గుడారాలు వేసుకొని ఉంటున్న 74 మంది సంచార జాతి సంక్షేమానికి కలెక్టర్ అరుణ్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు. వీరికి దశాబ్దాలుగా జనన ధృవీకరణ పత్రం లేకపోవడం కారణంగా అధికారులు ఆధార్‌కార్డు మంజూరు చేయక ఓటు హక్కు లేక నేతల నిరాదరణకు గురై చివరికి ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ వచ్చారు. రెండు రోజుల క్రితం గ్రీవెన్స్ డే నందు సంచార జాతి వారు కలెక్టర్ అరుణ్ బాబాను కలుసుకొని తమకు జరిగే అన్యాయాన్ని గురించి వివరించారు. సంచార జాతి వారికి వెంటనే జనన ధృవీకరణ పత్రాలను మంజూరు చేసి, ఆధార్ కార్డులకు అవకాశం కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరి చేర్చాలని కలెక్టర్ అరుణ్‌బాబు స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆగమేఘాలపై కొత్తచెరువు రెవెన్యూ అధికారులు బుధవారం 74 మంది సంచార జాతి వారికి జనన ధృవీకరణ పత్రాలను మంజూరు చేశారు. దీంతో వారికి ఆధార్ కార్డు మంజూరుకు మార్గం సుగమమం అయ్యింది. ఎన్నో ఫ్రభుత్వాలు మారినా తమ బతుకులు మారలేదని ఆవేదన చెందుతూ వచ్చిన సంచారజాతి వారి సమస్య పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవడంతో ఆ నిరుపేదల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

## అనంతపురం జిల్లాలో అన్ని స్థానాల్లో

# టిడిపి గెలవబోతోంది

**- కళ్యాణదుర్గం సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**

కళ్యాణదుర్గం టౌన్ సెప్టెంబర్ 06 ప్రభాతవార్త



సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గం విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత నాది, జిల్లాలో ఎంతో మంది రైతులు నష్టపోయారు, రైతులను ఆదుకొనేందుకు ఏఒక్క వైసిపినేత రాలేదు, టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులకు న్యాయం చేస్తాం అనంతపురం జిల్లా ప్రజలకు నేను రుణపడి ఉన్న అనంతపురం జిల్లాలో టిడిపి అన్ని స్థానాలు గెలవబోతుంది అన్నారు. సిఎం జగన్ చేతకాని దద్దమ్మ రాయలసీమ ద్రోహి అన్నారు. మద్యపానం నిషేదం అన్నారు అమలు చేయడం లేదు దొంగ సారా తెచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఎన్ని అరాచకాలు చేయాలో జగన్ అన్ని చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం విచ్చలవిడిగా విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేని గ్రామంలేదు టిడిపి అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామన్నారు. యువగళంపై కావిలనే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఆనాడు వైఎస్సార్‌కూడా నాపై ఎన్నో కేసులు పెట్టారు, పుంగనూరులోలో పర్యటించి ప్రశ్నిస్తే నాపై కేసులు పెట్టారన్నారు. నను ఒన అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారు ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదన్నారు. నేను చేస్తుంది ధర్మపోరాటం రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు.













# వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ప్రారంభం

## - పూజలు చేసి పనులు ప్రారంభించిన నగర మేయర్ మహ్మద్ వసీం



అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నగరంలో వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి వేడుకలను ఆదివారం నగర మేయర్ మహ్మద్ వసీం పూజలు చేసి పనులు ప్రారంభించారు. వినాయక చౌక్ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్‌లో నిర్వహించే వినాయక చవితి వేడుకల మంటప నిర్మాణం పనులను ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా నగర మేయర్ మహ్మద్ వసీం, గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. భారతీయుల అతిముఖ్య పండుగలలోవినాయక చవితి ఒకటన్నారు. ప్రతి ఒక్కరూ ఏ పని మొదలుపెట్టినా మొదట పూజించేది వినాయకుడి నేనని, వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గొప్పగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 1983లో ప్రారంభించి 41 ఏళ్లుగా ఉత్సవ కమిటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తుండటం గొప్ప విషయమన్నారు. వినాయకుని ఆశీస్సులతో నగర ప్రజలకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక ఉత్సవ సమితి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు మా పాలక వర్గం అందిస్తుందని, మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన నిర్వాహకులకు ఈ సందర్భంగా మేయర్ వసీం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గూడూరు మల్లికార్జున, సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్ భూషణ్, వైసీపీ నాయకులు ఖాజా, బిజెపి జిల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులు లలిత్‌కుమార్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పరుచూరి రమేష్‌బాబు, కార్యదర్శులు శ్రీనివాసులు, ప్రమోద్‌కుమార్, మురళీ, రామ చంద్రయ్య, శరత్‌బాబు, హర్ష, సందీప్, సత్యనారాయణ, గోపి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ప్రారంభిస్తున్న దృశ్యాలు

# ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులునిగా మున్నెపాకుల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనంతపురం జిల్లా కమిటీ సమావేశం బుధవారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో జరిగింది. సమావేశానికి ఎంఈఎఫ్ నాయకుడు మీసాల నాగభూషణ అధ్యక్షత వహించగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఎంఈఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో ఈ నెల 18 నుంచి 22 వరకు జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చిన్నోళ్ల శ్రీరాములు, జిల్లా అధ్యక్షునిగా మున్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండారు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యలమకూరు అశోక్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా బల్లో కంబగిరి స్వామి, జిల్లా కోశాధికారిగా దేవర పుల్లన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మున్నెపాకుల రమేష్



బండారు నాగేంద్ర



యలమకూరు అశోక్



దేవర పుల్లన్న

## డిఇఓ సాయిరాంను పరామర్శించిన వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరాం బెంగుళూరు లో ట్రిట్‌మెంట్ తీసుకుని డిశ్చార్జ్ అయిన తరువాత అనంతపురం వారి ఇంటి లో ఉన్న డిఇఓ సాయిరాంని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి కలిసి పరామర్శించారు. అనంతపురం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. డిఇఓ సాయిరాం త్వరగా కోలుకోవాలని, త్వరలో ఆఫీసుకి వచ్చి విధులు నిర్వహించాలి, దేవున్ని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు.



డిఇఓను పరామర్శిస్తున్న దృశ్యం

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, పాపంపేటలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ రామచంద్ర, కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుడు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరూ కూడా చక్కగా గోపికలు, కృష్ణుడి వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా జెసి పవన్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో టిడిపి నేత జెసి పవన్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ యూత్ నాయకుడు చిన్నజలాలపురం సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరుశురామ్ నేతృత్వంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ సోషియల్ మీడియా కోఆర్డినేటర్ ఎరిస్వామి, మైనార్టీ కార్యదర్శి మహ్మద్ గౌస్, పెద్దన్న, రామ కృష్ణ, రామాంజినేయులు, సూరి, సురేష్, రమేష్, ప్రసాద్, పూలకుంట పెద్దన్న, నరసింహులు, సతీష్, నారాయణస్వామి, ప్రసాద్, సురేష్, అశోక్, శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీలో శింగనమల టిడిపి నేతలు

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేస్తున్న బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి గంజి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధులు దేగల కృష్ణ మూర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి కూచి హరి, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, ఓబులాపురం శ్రీనివాసులు, నిట్టూరు శివాజీ, నరేంద్రకుమార్ యాదవ్, కోయగూర పెద్దన్న, చెండ్రాయుడు, తరిమెల చిరంజీవి, లోలూరు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలో శింగనమల టిడిపి నేతలు

## ఆత్మారాముని దేవాలయం అభివృద్ధి పనులకు అంచనా

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆదేశాల మేరకు బుధవారం టిటిడి ఆధ్వర్యంలో ఆత్మారాముని దేవాలయం అభివృద్ధి పనులకు అంచనా తయారు చేశారు. అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారులు చేయాల్సిన పనులను గుర్తించి కొలతలు తీశారు. అందులో భాగంగా ఈఓ బాబు మాట్లాడుతూ.. రాజగోపురం, విమాన గోపురం, బండ పరుపు నిర్మాణం, దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కళ్యాణకట్ట మరమ్మత్తులు చేపట్టాలని టిటిడికి చేపట్టాలని టిటిడికి అంచనా పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఇంజినీర్ హరిత, శింగనమల దేవాదాయ శాఖ చైర్మన్ జొన్నలగడ్డ సురేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ డా.శివశంకర్‌రెడ్డి, ఆలయ పూజారి లక్ష్మణ పూజారి, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొలతలు తీస్తున్న అధికారులు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయితీ వైఎస్సార్ కాలనీలో ఆల్ మతీను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రఫి అధ్యక్షత వహించి కృష్ణాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చిన్ని కృష్ణులు, చిట్టీ గోపికలు వేషదాణలో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం.ఎస్‌కె.ఎండీ రఫి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఫరీదా, గౌసీయా, ఆశ్రీఫా, ఆయేషా, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరలు పాల్గొన్నారు.



ఆల్‌మతీను స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటన

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సీలేపల్లి, కొరివిపల్లి గ్రామాల్లో నేడు(గురువారం) ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయం 7 గంటలకు పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. ఆమెతోపాటు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ఆ పార్టీ జడ్పిటిసి, ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కానున్నారు.



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# గుత్తిలో చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

## - అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

గుత్తిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. గురువారం బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుత్తిలో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. సభ స్థలాన్ని ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్‌తో కలిసి మాజీ శాసన సభ్యులు ప్రభాకర్ చౌదరి పరిశీలించారు. గుత్తిలో నిర్వహించే మీటింగ్‌కు పర్యవేక్షకుడిగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌లతో పాటు, స్థానిక నాయకులతో ఆర్ అండ్ బి భవనంలో సమావేశం నిర్వహించారు. సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులంతా కలిసికట్టుగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంతకల్లు ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, గుంతకల్లు టిడిపి నాయకులు, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, రాంబాబు, మురళీ పాల్గొన్నారు.




పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతున్న ప్రభాకర్‌చౌదరి

# రైతులు ప్రత్యామ్నాయపంటలను సాగుచేయాలి

## - జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ప్రస్తుతం జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా భూమిలో తేమను సద్వినియోగం చేసుకుంటూ రైతులు ఖాళీగా వున్న పొలాల్లో ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, పెసలు, అలసందలు, కొర్రలు, జొన్న పంటలను సాగుచేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తొందన్నారు. పంటలు సాగుచేయదలిచిన రైతులు తమ గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో సాగులో వున్న ఆముదం పంట శాఖీయ దశలో వుందని ఎకరానికి 15 కిలోల యూరియాను వేసినట్లు అయితే అధిక దిగుబడి వచ్చే అవకాశం వుందన్నారు. ఆముదం, కంది పంటల్లో నీటి సంరక్షణ సాలును ఏర్పాటు చేసుకోవడం వల్ల తేమను అధిక రోజులు వుండేటట్లు చేసుకోవచ్చున్నారు. బెట్టకు గురి అయిన కంది, ఆముదం, వేరుశనగ పంటల్లో పంట బెట్ట నుండి త్వరగా కోలుకోవాలంటే వర్షం ఆగిపోయిన వెంటనే పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు లేదా 19:19:19 లేదా యూరియాను 10 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆమె తెలిపారు.

# ఘనంగా జెసి పవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ పారిశ్రామిక వేత్త జెసి పవన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మి నరసింహా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం జరపడం జరిగింది. సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మధ్య కేక్ కట్ చేసి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు పుట్లూరు కులశేఖర్‌రెడ్డి చేయడం జరిగింది. జెసి పవన్‌రెడ్డి అనంతపురం పార్లమెంట్ పరిధజలోని జిల్లా ప్రజలకు గతంలో అనేక మంది కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణ పొందడం జరిగింది. అంతేకాకుండా నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న కొన్ని ప్రాంతాల్లో దాదాపు 250కిపైగా వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేడయం జరిగింది. అంతేకాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఈ పార్లమెంట్ పరిధిలో చేశారు. భవిష్యత్తులో కూడా కచ్చితంగా జిల్లా ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఉపయోగపడాలని భగవంతుని ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు అన్నదాన కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు కూడా జెసి పవన్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నేతలు



అన్నదానం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# పవన్ రాజకీయకంగా ఉన్నత పదవులను అధిరోహించాలి

## - ఘనంగా జే.సి.పవన్ జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త

మాజీ పార్లమెంట్ సభ్యులు జే.సి.దివాకర్‌రెడ్డి తనయుడు అనంతపురం టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ జే.సి. పవన్‌కుమార్‌రెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆపార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి బసిరెడ్డి నారాయణరెడ్డి ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. జే.సి.పవన్‌కుమార్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను బుధవారం ఆపార్టీ శ్రేణులు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు, ఎద్దులపల్లి రోడ్డులో వేర్వేరుగా నిర్వహించిన ఆపార్టీ శ్రేణులు కేకన్‌ను కట్‌చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా బొల్లు శ్రీనివాసరెడ్డి, బసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాజకీయ కురువృద్ధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు జే.సి.దివాకర్‌రెడ్డికి పామిడి మండలంతో ప్రత్యేకమైన అనుభందం ఉందంటూ ఇక్కడి వారంతా ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినా జే.సి.పవన్‌కుమార్‌రెడ్డి తక్షణం స్పందిస్తారని తెలిపారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళటంలో బాగంగా జే.సి. పవన్ కుమార్‌రెడ్డి ప్రత్యేకించి పామిడిపై దృష్టిని కేంద్రీకరించి పార్టీ పరంగా ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తూ కార్యకర్తల అభ్యున్నతికి పాటుపడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలెదురైనా వెంటనే స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న జే.సి. పవనకుమార్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయు రారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, టిడిపి మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, నాయకులు పఠాన్ ఖలందర్, మహమూబ్‌బాషా, బాబాఫకృద్దీన్, గాదిలింగ, పాళ్యం రామాంజనేయులు, రమేష్‌గౌడ్, పట్రా శ్రీనివాసులు, జగన్‌గౌడ్, షేక్షావలి, రంగనాయకులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న బసిరెడ్డి నారాయణరెడ్డి

## అంగరంగ వైభవంగా బృహస్పతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పరిపూర్ణత్వానికి ప్రతీక, ప్రకృతి తత్వానికి నిలువెత్తు నిదర్శనం, కృష్ణతత్వం. శ్రావణమాసంలో విష్ణు స్వరూపాలలో అష్టమి రోజున అష్టమావతారంగా ఈభూమి మీద వెలసిన సాక్షాత్తు భగవత్ స్వరూపం కృష్ణరూపం- అలాంటి కృష్ణుని జన్మదినమైన కృష్ణాష్టమి వేడుకలను బృహస్పతి పాఠశాలలో సంగమేష్‌నగర్, కరస్పాండెంట్ రవిశంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుని వేషాలలో అత్యాద్భుతంగా అలంకరించుకుని వచ్చి అందరినీ అలరించారు. పాఠశాలల కృష్ణుని విగ్రహం ఉట్టి ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విద్యార్థులంతా ఉత్సాహంతో కృష్ణ గీతాలకు నృత్యవం చేశారు. నా తర్వాత ఉట్టిని కొట్టడం జరిగింది. ఈ ఉత్సవంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. చివరగా కరస్పాంఎడంట్ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.




కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## సాయివిజ్ఞాన్ పాఠశాలలో కృష్ణాష్టమి దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులోభాగంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు, ఎంపి శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొనడం జరిగింది. ముందుగా అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగను ప్రతి ఒక్కరు జరుపుకుంటారు. శ్రీ కృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటారు. శ్రీకృష్ణాష్టమిని, గోకుల అష్టమిగా కూడా పిలవబడడం జరుగుతుంది. కృష్ణపక్షంలో ఎనిమిదవ రోజు కృష్ణుడు జన్మించడం జరిగంది అని చెప్పారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు రాధా కృష్ణుడిలా, గోపికలలాగా తయారై అందరినీ ఆలపించడం జరిగింది. చివరగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉట్టినికొట్టించి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.



కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## చంద్రబాబును కలిసిన దేగల



చంద్రబాబుతో మాట్లాడుతున్న దేగల కృష్ణమూర్తి



మరింతగా మేనిఫెస్టోని ప్రజలకు చెప్పండి అంటున్న చంద్రబాబు

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని రాయదుర్గం రాయల్ డిగ్రీ కాలేజీలో బుధవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి మరింత చురుకుగా తీసుకెళ్లాలన్నారు. ఆయన వెంట మార్కెట్‌యార్డు మాసుల్ చంద్రమోహన్, నిట్టూరు శివాజీ, చెండ్రాయుడు, కోయగూర పెద్దన్న చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బచ్‌పన్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని రామ్‌నగర్‌లోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగను పురస్కరించుకుని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో హాజరై చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థులు ప్రిన్సిపాల్ లక్ష్మి సరితరెడ్డి, డైరెక్టర్ అన్వర్‌జాన్, చైర్మన్ దాదా గాంధీ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నార్పల రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని వైద్యులు తెలిపారు. మండలం లోని శిద్ధరాచెర్ల గ్రామ పంచాయతీ దుర్గం గ్రామంలో సర్పంచు సాకే రామాంజినేయులు ఆధ్వర్యంలో బుధవారం బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు జ్వరాలపై సర్వే నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా నీటి తొట్టెలు, డ్రమ్ములను శుభ్రం చేయించి మురుగునీరు వున్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రజలు జ్వరాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవించాలన్నారు. రాత్రి వేళల్లో దోమల నివారణకు వేపాకు పొగ వేసుకోవడంతో దోమతెరలు వాడాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ విజయమ్మ, సూపర్‌వైజర్ శ్రీరాములు, ఎంహెచ్ఎల్‌పి అమృత, ఏఎన్ఎం ఫరీదాభాను, ఆశావర్కర్లు వీరనారాయణమ్మ, సునీత, ఈశ్వరమ్మ, అంజలి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఆత్మకూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని వడ్డిపల్లి టోల్‌గేట్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. స్థానిక పోలీసులు తెలపిన వివరాలు మేరకు వీరద్దరు ద్విచక్రవాహనంపై ఆత్మకూరుకు వస్తూవుండగా అనంతపురంకు టమోటలను తీసుకెళ్ళే బొలేరా వాహనం ఎదురుగా వస్తూన్న ద్విచక్ర వాహనంను ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఉన్న కట్టారి ఓబు ళరెడ్డి(34), సురేష్‌రెడ్డి (48)ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు ఎస్ఐ జనార్ధన్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు. మృతుదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు.




రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆత్మకూరు యువకులు

## 24 గంటలు గడవకనే ముగ్గురు విద్యార్థుల మిసింగ్ కేసును చేదించిన బుక్కరాయసముద్రం పోలీసులు



విద్యార్థులను పట్టుకున్న పోలీసులు



విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యంతో మాట్లడుతున్న సిఐ నాగార్జునరెడ్డి

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

24 గంటలు గడవకనే ముగ్గురు విద్యార్థుల మిస్సింగ్ కేసు ను బుక్కరాయసముద్రం పోలీసులు చేధించారు. వివరాల్లోకి వెళ్ళితే బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని వడియంపేట గ్రామ సమీపంలో ఉన్న కేశవరెడ్డి రెసిడెన్షియల్ పాఠశాల్లో నుంచి 9వ తరగతి చదువుచున్న ముగ్గురు విద్యార్థులు స్కూల్ టీచర్లకు లేదా యాజమాన్యనికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వెళ్ళిపోయారు స్కూల్ యాజమాన్యం పోలీసుస్టేషన్‌ల్లో ఫిర్యాదుచేయడంతో సిఐ నాగార్జునరెడ్డి వెంటనే కేసునమోదు చేశారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలమేరకు ముగ్గురు విద్యార్థుల ఆచూకి కోసం మూడు ప్రత్యేక బృందాలు జిల్లాలోనే కాకుండ పొరుగుజిల్లాలో కూడ మూడు ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దిగాయి అనంతపురం రూరల్ డీఎస్పీ బివి శివారెడ్డి పర్యవేక్షణలో గాలింపుచర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కర్నూల్ రైల్వేస్టేషన్లో ఉన్న ముగ్గురు విద్యార్థుల ఆచూకి కనుగొని పట్టుకున్నారు. 24 గంటలు గడవకనే విద్యార్థుల మిస్సింగ్ కేసు ఛేదింపులో శ్రమించిన సిఐ నాగార్జునరెడ్డి, ఎస్సై శ్రీనివాసులను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసులు అభినందించారు.

# పవన్-సురేందర్‌రెడ్డి మూవీ సమాచారం






పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఇపుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. పొలిటికల్‌గా యాక్టివ్‌గా ఉంటూనే వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటికే ఓజీ,ఉస్తాద్ భగత్‌సింగ్, హరిహరవీరమల్లు షూటింగ్‌లు జరుగుతున్నాయి. కాగా స్టైలిష్ ఫిల్మ్ మేకర్ సురేందర్ రెడ్డితో పవన్ కళ్యాణ్ మూవీ అనౌన్స్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది పవన్ బర్త్‌డేకు ఈసినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. కాగా, ఆఫీస్ స్టార్ట్ చేసి ప్రీప్రొడక్షన్‌పనులు చేస్తున్నట్టు తెలిసింది.ఈచిత్రం స్ట్రెయిట్‌సినిమా అని తాజా సమాచారం. మరిన్ని అప్‌డేట్స్‌ను మేకర్స్ వెల్లడించనున్నారు.

# 'జవాన్' టీంకు సూపర్‌స్టార్ విషెస్





బాలీవుడ్ బాద్‌షా, కింగ్‌ఖాన్ షారూఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ జవాన్ గురువారం విడుదల కానుంది.. హిందీలో మాత్రమే కాకుండా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది..ఈచిత్రం రిలీజ్ సందర్భంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు సోషల్ మీడియావేదికగా బెస్ట్ విషెస్ తెలిపారు.. ఇట్స్ టైమ్ ఫర్ జవాన్ ..పవర్‌ఫుల్ షారూఖ్‌ను చూసేందుకు ఎగ్జయిట్ అయ్యారు ఆయన.. సినిమా బ్లాక్‌బస్టర్ సాధించాలని విష్ చేశారు..కుటుంబ సభ్యులతో సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. సూపర్‌స్టార్ చేసిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారుతోంది.

**టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి..ఈనెల 7న (నేడు) విడుదల కానుంది.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు నిర్మించారు. మహేష్‌బాబు. పి. దర్శకత్వం వహించారు. రిలీజ్ సందర్భంగా హీరోయిన్ అనుష్కశెట్టితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## నా హార్ట్‌కు దగ్గరైన మూవీ:

**ఈచిత్రం ఎలా స్టార్ట్ అయ్యింది? రిలీజ్ గురించి ఎలా ఫీలవుతున్నారు?**

కథతో దాదాపు రెండేళ్ల ప్రయాణం చేశాను. 2019లో కథ విన్నాను.. సినిమా నా మనసుకు చాలా దగ్గరైంది. విడుదల గురించి చాలా భయాందోళనకు గురవుతున్నాను.. ఎందుకంటే, రోజు చివరిలో ప్రేక్షకులు, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి. షూటింగ్‌లో మొదటిరోజు , సినిమా విడుదల సమయంలో నేను నెర్వస్‌గా ఉన్నాను.

**మీ పాత్ర గురించి చెప్పండి?**

సినిమా చూస్తే కేవలం అభ్యుదయవాదం మాత్రమే కాదు. ఆమె లండన్‌లో మాస్టర్ చెఫ్. ఆమె కెరీర్ ఓరియెంటెడ్.. కానీ ఇతర విషయానికి వస్తే. ఆమె ఎమోషన్స్‌ను కలిగి ఉన్న చాలా సాధారణ వ్యక్తి.. కథ సిద్ధు పోలిశెట్టి, అన్విత రావెలిశెట్టి గురించి వీరు ఎవరు? ఎందుకు కలిసి వచ్చారు.? వారి ప్రయాణం ఏంటి? చాలా మందికి అన్వితతో సంబంధం ఉందని నేను భావిస్తున్నాను.

**నవీన్‌తో కలిసి వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

నాచురల్ పెర్ఫార్మర్... కామెడీ మాత్రమే కాదు.. ఎమోషన్స్‌ను కూడ బాగా పండిస్తాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో నవీన్ యొక్క ఇంకో కోణాన్ని చూస్తారు.. అతనితో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవటం చాలా ఆనందంగా ఉంది.

**దర్శకుడు మహేష్‌బాబు తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

ఈ కథ గురించినాకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా తెలిసింది. అతను మహేష్‌గారికి , యూవీ క్రియేషన్స్‌కు కూడ తెలుసు.. నేను స్క్రిప్టు విన్నాను.. వెంటనే నాకు నచ్చింద.. ఇది చాలా సింపుల్ స్టోరీ. కామెడీ, ఎమోషన్స్‌ను చక్కగా బ్యాలెన్స్ చేసి మహేష్‌గారు అందంగా ప్రజెంట్ చేశారు.

**సినిమా గురించి మెగాస్టార్ చిరంజీవి చేసిన ట్వీట్ చూసి మీకు ఎలా అన్పించింది**

ఇది చాలా హృదయపూర్వకంగా ఉంది.. చిరంజీవిగారు సినిమాలోని ఒక్కో సన్నివేశం గురించి చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా తరచుగా రావాల్సిన అవసరం ఉందన్నారు.. చిరంజీవిగారి లాంటి వారు తమ సమయాన్ని వెచ్చించి మా సినిమా గురించి మాట్లాడుకోవట చాలా గొప్ప అనుభూతి ప్రేక్షకులకు కూడ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**మళ్లీ యూవీ క్రియేషన్స్‌తోకలిసి ఈసినిమా చేయటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా ఉంది.. పనిచేసే ప్రతిఒక్కరితో, వారు సానుకూలతను,ప్రేమను కురిపిస్తారు.. ఎపుడూ ఏదో ఒక విభిన్నమైన పని చేయటానికి ప్రయత్నిస్తారు. వాళ్లకు కూడ స్క్రిప్టు బాగా నచ్చింది.. యూవీ క్రియేషన్స్ లాంటి బ్యానర్‌లో పనిచేయటం నిజంగాఅద్భుతం. మిర్చి, భాగమతి సినిమాల్లో నాకు అద్భుతమైన పాత్రలు ఇచ్చారు.

**ఫ్యూచర్‌లో మీ నుంచి అరుంధతి లాంటి సినిమాలు ఆశించవచ్చా?**

ఖచ్చితంగా, నేను ఇష్టపడతాను.. నా కెరీర్‌లో అరుంధతికి ప్రత్యేక స్థానం ఉంది. శ్యామ్ ప్రసాద రెడ్డిగారు , కోడి రామకృష్ణ గారు లేకుండా ఇది సాధ్యం అయ్యేది కాదు.. వారికి విజన్ ఉంది.. నేను ఆ పాత్రను చేయగలనని నమ్మారు. అన్నీ సరిగ్గా జరిగినపుడు అరుంధతి లాంటి క్లాసిక్స్ వస్తాయి అని ఎపుడూ నమ్ముతాను.. అరుంధతి జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుంచు కుంటాను.

**ఈసినిమా గురించి మీ ఫ్యాన్స్‌కు ఏం చెప్పదలచుకున్నారు?**

కెరీర్ ప్రారంభం నుంచి నాకు సపోర్ట్‌గా నిలిచిన నా అభిమానులకు థాంక్స్ చెప్పాలను కుంటున్నాను.. వారు నా నిర్ణయాలను గౌరవించారు.. నా కుటుంబం వలే ఎలాంటికండిషన్స్ లేని ప్రేమను కురిపించారు.ఈచిత్రం చాలా కామెడీ, ఎమోషన్స్‌తో నిండి ఉంటుంది.. అన్నివర్గాల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.



# బ్యూటీకి టాలీవుడ్ ఆఫర్లు!

ఇటీవల కాలంలో సంచలనం సృష్టించిన హీరోయిన్ యంగ్ బ్యూటీ సాక్షి వైద్యే.. డాక్టర్ అయిన ఈ నార్త్ ఇండియన్ భామ తనతొలి సినిమా అవకాశం రాకముందే సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యింది.. ఆ తర్వాత అక్కినేని అఖిల్‌తో ఏజెంట్‌లో నటించింది. కానీ ఆమె అందం, అభినయం ఆకట్టుకుంది. వరుణ్‌తేజ్‌తో కలిసి గాండీవధారి అర్జున లో నటించింది. టాలీవుడ్‌లో ఈ భామకు మంచి అవకాశాలే వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఎప్పటికపుడు స్టైలిష్‌ఫొటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోందీభామ.

# 'స్కంద' రిలీజ్ డేట్ ఫిక్స్..


బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద... ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ నిర్మిస్తున్న ఈచిత్రం రిలీజ్ కోసం బెస్ట్ డేట్‌ను లాక్ చేశారు.. డెడ్లీకాంబినేషన్‌లోరూపొందిన ఈ క్రేజీయెస్ట్ ప్రాజెక్టు సెప్టెంబర్ 28న విడుదల కానుంది.స్కంద గురువారం విడుదల కానుంది.. కాబట్టి లాంగ్ వీకెండ్ అడ్వాంటేస్ ఉంటుంది.. ఆ తర్వాత సోమవారం గాంధీ జయంతి శెలవు..దసరా శెలవులు కూడ కలిసి రాబోతున్నాయి... ఈ రకంగా హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌కు ఇది పర్ఫెక్ట్ డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్, శ్రీలీల అందమైన చిరునవ్వులు చిందిస్తున్నారు.పంచెకట్టులో రామ్ చాలా అందంగాకూల్‌గా ఉన్నారు. శ్రీలీల గాగ్రా చోళీతో చాలా అందంగా కన్పి స్తోంది. ఇద్దరూ ఆహ్లాదకరమైన చిరునవ్వుతో కన్పిస్తున్నారు. ఈ సినిమా పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ విడుదల అయ్యాక క్రేజ్ మరింత పెరిగింది. స్కంద రామ్‌కు మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ సినిమా. ఈ చిత్రం ప్రీరిలీజ్ బిజినెస్‌లో కూడ రికార్డు సృష్టించింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందించారు. జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తు న్నారు. స్కంద మూవీ తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.



# మెగాస్టార్ ప్రశంసలతో బిగ్ సక్సెస్ అందుకున్న ఫీలింగ్

'రారా కృష్ణయ్య' మూవీతో దర్శకుడిగా ఎంట్రీ అయిన మహేష్‌బాబు.తొలి చిత్రంతోనే మంచి లవ్‌స్టోరీని రూపొందించి ప్రతిభగల దర్శకుడిగా గుర్తింపు పొందారు.కొంత గ్యాప్ తర్వాత ఇపుడు మిస్‌శెట్టి–మిస్టర్ పోలిశెట్టిని తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. గురువారం ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు మహేష్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. .మా సొంతూర భీమవరం.. అక్కడి నుంచి వైజాగ్‌కు వచ్చాం... సినిమాలంటే చాలా ఇష్టం. కాలేజీ రోజుల్లోనే కథలు రాయటం, దర్శకత్వంపై ఇంట్రెస్ట్‌కలిగింది.అలా ఇండస్ట్రీకి వచ్చాను. రారా కృష్ణయ్య నా తొలి చిత్రం. ఆ తర్వాత కొన్నింటిక్ టాక్స్ జరిగాయి.అనుకోని కారణాలతో సెట్స్‌మీదకు రాలేదు . ఈ గ్యాప్‌లో కథలు రాసుకుంటూ వచ్చాను. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథను అనుష్క ఫ్రెండ్‌కి చెప్పాను. అనుష్క ఒకరోజు పిలిపించి కథ చెప్పమంది. అక్కడే యూవీ ప్రొడ్యూసర్లు ఉన్నారు.. ఈ కథను చెప్పగానే ఆమెకు నచ్చింది. ఆమె ప్రాజెక్టులోకి వచ్చారు. యూవీ సంస్థ కూడ ఇంప్రెస్ అయ్యిం ది. 2019లో నవీన్‌గారికి కథ చెప్పా.3 నెలలు టైమ్ తీసుకుని ఒకే చెప్పారు. ఈ సినిమాలో బోల్డ్‌కంటెంట్ ఉంటుంది కానీ అడల్ట్ మూవీ కాదు.అనుష్క, నవీన్ లాంటి యాక్టర్స్‌కు ఒక ఇమేజ్ , క్రెడిబిలిటీ ఉంటుంది.. సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ వచ్చింది. చిరంజీవిగారు మాసినిమా చూసి మాకు ఫోన్ చేశారు..నేను ఫోన్‌లోనే సంతోషంలో ఉగిపోయాను. ఆయన మాట్లాడటం సర్‌ప్రైజ్ చేసింది. ఆయన మమల్ని ఆయన ఇంటికి పిలిపించి అభినందించారు.ఇది పెద్ద సక్సెస్ కొట్టిన ఫీలింగ్






# 'మా నాన్న సూపర్‌హీరో' షూటింగ్ కంప్లీట్

సుధీర్‌బాబు హీరోగా లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో చేస్తున్నయూనిక్ కంటెంట్‌మూవీ మానాన్న సూపర్ హీరో... సిఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్‌తో ఉన్న సెల్ఫీస్ వీడియోను సుధీర్‌బాబు తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాదర్స్ డే సందర్భంగా మనసుని హత్తుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. తండ్రి కొడుకల మధ్య అనుబంధానికి నిజమైన అర్థం చెబుతూ మనసుల్ని కదిలించే ఓ అద్భుతమైన ప్రయాణంగా ఉండబోతున్నట్టు తెలిసింది.. సుధీర్‌బాబు సరసన అర్ణ హీరోయిన్‌గా నటిస్తోంది. సాయిచంద్, షాయాజీ షిండే, రాజుసుందరం, శశాంక్, ఆమని, అన్నీ నటిస్తున్నారు.



# డబ్బింగ్ పనులు స్టార్ట్



దక్షిణాది నుంచి రిలీజ్‌కు రెడీగా ఉన్న భారీ చిత్రాల్లో ప్రభాస్ నటించిన సలార్ కూడ ఉంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది... ఈనెల 28నరిలీజ్ కావాల్సి ఉంది.. అయితే ప్రస్తుతం వాయిదా పడింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోవెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కారణంగా రిలీజ్ వాయిదా పడి నట్టు తెలిసింది. డబ్బింగ్ వర్క్ షురూ అయినట్టు తెలుస్తోంది.. తెలుగు, కన్నడ భాషల్లో స్టార్ట్ అయ్యింది. ప్రభాస్ ఈ డబ్బింగ్‌వర్క్‌ను స్టార్ట్ చేసినట్టు సమాచారం. ఈచిత్రాన్ని వీలైంత త్వరగా కంప్లీట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహిస్తున్నారు.

# నిత్యం ఫ్యాన్స్‌తో టచ్‌లోనే.!

ప్రణీత సుభాష్ తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.. అగ్ర హీరోల సరసన కూడ ఆమె నటించింది. కొన్నింట రెండో హీరోయిన్‌గా పేరొందింది. అంతేకాదు ఇపుడు సినిమాలకు ఒకింత దూరంగా ఉన్నా, సోషల్‌మీడియాలో మాత్రం అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది. నిత్యం ఒక ఫొటో పోస్ట్ చేస్తూ తన ఫాలోవర్స్‌ను పెంచు కుంటూనే ఉంది. ఆమె తల్లి అయిన తర్వాత గ్లామర్‌లో ఏమాత్రం తగ్గలే దనేటాక్ ఉంది రీసెంట్‌గా భిన్నమైన డ్రెస్‌లోతన గ్లామర్‌ను మరింత హైలెట్ చేసే యత్నం చేసింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలాన్ని వేడెక్కిస్తున్నాయి.





న్యూ మూవీ లుక్: 'క్రిమినల్'లో తనిష్